IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

Truth of News

# సూర్య వాస్తవం


http://www.suryavastavam.in

http://www.suryavastavam.in

శుక్రవారం | 05 జూలై 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 31
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






## రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

- ఎపికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచండి
- రాష్ట్ర పునర్నిర్మాణానికి తోడ్పాటు అందించండి
- విభజన సమస్యలపైనా దృష్టి సారించండి
- ప్రధాని మోడీ, కేంద్రమంత్రులకు సిఎం చంద్రబాబు వినతి
- బిజీబిజీగా ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సాయం కోరడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని సిఎం చంద్రబాబు ప్రధాని మోడీని, మంత్రులను కోరారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేశారు. ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. ఈనెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం సహా, రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు. గత ప్రభుత్వం విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసిన సీఎం.. ఆ తర్వాత మరికొందరు మంత్రులను కలిసి వినతులు సమర్పించారు. కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని 2లో

కేంద్రమంత్రులతో సిఎం చంద్రబాబు

## ‘నీట్‌ను రద్దు చేయొద్దు’

### సుప్రీం కోర్టును ఆశ్రయించిన 56 మంది ర్యాంకర్లు

న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) :నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. “పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు 2లో




## టీమిండియా ప్లేయర్లకు ప్రధాని అల్పాహారం

క్రికెటర్లను పేరుపేరునా అభినందించిన మోడీ 2లో



## రైతులకు బకాయిలు చెల్లింపు కోసం రూ.వేయి కోట్లు విడుదల 4లో



## రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కె.కేశవరావు



హైదరాబాద్ (సూర్య వాస్తవం) : రాజ్యసభ సభ్యత్వానికి కె.కేశవరావు (కేకే) రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేశారు. కేకే బుధవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో దిల్లీలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భారాస నుంచి రాజ్యసభకు ఎన్నికైన కేకే.. పార్టీ మారడంతో తన రాజ్యసభ సభ్యత్వాన్ని వదులుకోవాలని నిర్ణయించుకున్నారు. రాజ్యసభ సభ్యుడిగా రెండేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.

## కువైట్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



రాజమహేంద్రవరం, (సూర్య వాస్తవం) : కువైట్ అగ్ని ప్రమాదం లో మరణించిన కుటుంబాలకు సీఎం సహాయ నిధి నుంచి చేరో ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించడం జరిగిందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గోదావరి బండ్ వద్ద నిర్వహించిన అల్లూరి జయంతి వేడుకల సందర్భంలో బాధిత కుటుంబ సభ్యులకు మంత్రి చెక్కును అందచేశారు. ఈ సంధర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఇటీవల కువైట్ దేశంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన జిల్లాకు చెందిన ముల్లేటి సత్యనారాయణ , మీసాల ఈశ్వరుడు కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి, మృతులకి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. జూన్ 12 న కువైట్ లోని ఏడు అంతస్తుల భవనంలో ని వంట గదిలో జరిగిన ప్రమాదంలో మృత్యు వాత పడినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి మనోధైర్యం కల్పించాలని పేర్కొనడం జరిగిందని , వారి ఇంటికి స్వయంగా వెళ్ళి పరామర్శించి , ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి బాధిత కుటుంబాలకు చేరో ఐదు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన 2లో

## పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తాం


4లో

## విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర హెూంశాఖ చొరవ తీసుకోవాలి



న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కోరామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రధాని, హెూం మంత్రి అమిత్ షాతో భేటీ అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. “ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు.. ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచనతోనే ప్రధాని, కేంద్రమంత్రులను కలిశాం. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలపై వినతిపత్రాలు ఇచ్చాం. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలన్న ఆలోచనతోనే వారిని కలిశాం. కేంద్రం వైపు నుంచి కూడా సానుకూల స్పందన కనిపించింది. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర హెూంశాఖ చొరవ తీసుకోవాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని, జిల్లాకో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని, మా వినతులకు ప్రధాని మోదీ, హెూం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు” అని భట్టి విక్రమార్క తెలిపారు.

## రాష్ట్రానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

మొదటి పేజీ తరువాయి

చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డితో పాటు పలువురు ఎంపీలు చంద్రబాబు వెంట ఉన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సుమారు అరగంట పాటు సమావేశం జరిగింది. ఏపీకి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. పోలవరం,అమరావతి నిర్మాణానికి కేంద్ర నుంచి ఆర్థిక సాయాన్ని అందించాలని బాబు కోరినట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. దాదాపు అరగంట పాటు సాగిన సమావేశంలో చంద్రబాబు డిమాండ్లపై ప్రధాని సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో భేటీ అయిన చంద్రబాబు.. వివిధ అంశాలపై మాట్లాడారు. మధ్యాహ్నం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం అయ్యారు. సాయంత్రం కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, హర్దీప్ సింగ్ పురీతో భేటీ అవుతారు. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు శుక్రవారం ఉదయం 9 గంటలకు నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం, ఉదయం 10 గంటలకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉదయం 10:45 గంటలకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, మధ్యాహ్నం 12:30 గంటలకు కేంద్ర మంత్రి అథవాలేతో భేటీ అవుతారు. అనంతరం పలువురు పారిశ్రామికవేత్తలతో పాటు జపాన్ రాయబారితో సీఎం భేటీ అవుతారు. సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకుంటారు. అటు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఢిల్లీలో పర్యటిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను సైతం కలవనున్నారు. రాష్టానికి రావాల్సిన పెండింగ్ నిధులు సహా విభజన హామీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా విజ్ఞప్తి చేయనున్నారు. ఈ నెల 6న ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ సందర్భంగా విభజన హామీలు, పెండింగ్ అంశాలు చర్చించనున్న క్రమంలో ఈ అంశాన్ని కూడా ప్రధాని దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఢిల్లీకి వచ్చిన చంద్రబాబు.. శుక్రవారం కూడా పలువురు కేంద్ర పెద్దలను కలిసి ఏపీకి చెందిన అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ పునర్ నిర్మాణం, కేంద్రం మద్దతు సహకారం ఎజెండాగా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సాగుతోంది. ఇదిలావుంటే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడించారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. అందులో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యినట్లు ఎంపీ తెలిపారు. చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో రాజధాని అవుటర్ రింగ్ రోడ్డు సహా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు ఫ్లై ఓవర్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి పచ్చజెండా ఊపినట్లు ఎంపీ చెప్పారు. వీటన్నింటిపై త్వరలోనే ఆదేశాలు రానున్నట్లు కేశినేని శివనాథ్ చెప్పుకొచ్చారు.

## 'నీట్‌ను రద్దు చేయొద్దు'

చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలి" అని గుజరాత్‌కు చెందిన సిద్ధార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

## కువైట్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

చెక్కులని అంద చేశామన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని ఆకుటుంబాలని మంత్రి భరోసా కల్పించడం జరిగింది. ఈ సంధర్భంగా ముల్లేటి సత్యనారాయణ సతీమణి అనంతలక్ష్మి తరఫున కుమారుడు వెంకట సాయి కి , మీసాల ఈశ్వరుడు భార్య చిట్టి కాసులకి మంత్రి కందుల దుర్గేష్ , కలెక్టర్ పి. ప్రశాంతి, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ల చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందచేసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి కందుల దుర్గేష్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# టీమిండియా ప్లేయర్లకు ప్రధాని అల్పాహారం

న్యూఢిల్లీ (సూర్య వాస్తవం) : విండీస్-అమెరికా సంయుక్త ఆతిథ్యంగా జరిగిన పొట్టి కప్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా గురువారం ఉదయం స్వదేశానికి చేరుకుంది. ఈసందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. భారత జట్టు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయింది. ప్రధానితో కలిసి ఆటగాళ్లంతా అల్పాహారం చేశారు. ఈసందర్భంగా ప్రతీ క్రికెటర్‌ను మోదీ ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధాని నివాసం నుంచి వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరారు. భారత క్రికెటర్లు నేరుగా ముంబయికి వెళ్లారు. సాయంత్రం 5 గంటలకు రోడ్‌షో, అనంతరం వాంఖడే వేదికగా సన్మానం జరగనుంది. ఫైనల్ రోజున మోదీ స్వయంగా ఫోన్ చేసి ప్లేయర్లతో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు 11 ఏళ్ల తర్వాత టీమ్‌ఇండియా వరల్డ్ కప్ నెగ్గింది. చివరిగా ఎంఎస్ ధోనీ నాయకత్వంలో వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అలాగే రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను దక్కించుకోవడానికి 17 ఏళ్లు పట్టింది. 7 ఏళ్ళ తర్వాత టీ20 వరల్డ్ కప్ గెలవడంతో దేశంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఢిల్లీలో అభిమానులు భారత క్రికెట్ జట్టుకు గ్రాండ్ గా స్వాగతం పలికారు. బార్బడోస్ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్న టీమిండియా జట్టు ఐటీసీ మౌర్య హోటల్‌లో ప్రత్యేకంగా కేక్ కటింగ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమం తర్వాత ప్రధాని మోదీని భారత క్రికెటర్లు కలిశారు. దాదాపు రెండు గంటల పాటు ఆటగాళ్లతో మోదీ సంభాషించారు. టీ20 ప్రపంచకప్ సాధించినందుకు అభినందనలు తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక విభాగం

## - నిర్మూలనకు కఠినంగా వ్యవహరిస్తామన్న హోంమంత్రి అనిత



అమరావతి, (సూర్య వాస్తవం) : గంజాయి కట్టడికి కఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఠిన చర్యలకు దిగుతోంది. గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ గురువారం సమావేశమై చర్చించింది.. బోర్డర్లల్లో చెక్ పోస్టులను పటిష్టం చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సూచించింది. గంజాయి సాగుని అరికట్టేలా చర్యలు చేపట్టాలని మంత్రులు అన్నారు. గంజాయి సాగు చేసే పేదలు, గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది కేబినెట్ సబ్ కమిటీ.. ఇగంజాయి సాగు చేయాలని గిరిజనులను కొందరు ప్రోత్సహిస్తున్నారని మంత్రి అనిత మండిపడ్డారు.. పేద గిరిజనులు కాఫీ సాగు వైపు కాకుండా.. గంజాయి సాగు వైపు మళ్లించేలా కొందరు ప్రలోభాలకు గురి చేస్తున్నారని.. గత ప్రభుత్వం సెబ్ ఏర్పాటు చేసినా గంజాయితో పాటు ఇసుక, ఎర్ర చందనం అక్రమ రవాణ బాధ్యతలు కూడా సెబ్ కే కేటాయించారని ఆరోపించారు.అయితే, గంజాయి నివారణకు కఠిన చర్యలు తీసుకుంటాం అని ప్రకటించారు మంత్రి అనిత.. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ఐజీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తామని.. గంజాయి కట్టడికి.. ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గంజాయికి బాధితులకు డి-ఎడిక్షన్ సెంటర్లపై ఫోకస్ పెడతాం. సరైన ఉపాధి, విద్యా సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 80 శాతం గిరిజనులే గంజాయి క్యారియర్లుగా ఉన్నారు. జైళ్లల్లో 15 ఏళ్ల నుంచి గంజాయి రవాణా చేసిన గిరిజన యువకులు ఉన్నారు. గంజాయిని ప్రొత్సహిస్తోన్న కింగ్ పిన్ల మీద ఫోకస్ పెడతాం అని హెచ్చరించారు. 100 రోజుల్లో గంజాయిని వీలైనంత వరకు కట్టడి చేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తాం. గంజాయిని అరికట్టేలా పొరుగు రాష్ట్రాల సీఎంలతో మాట్లాడేందుకు కార్యాచరణ సిద్ధమవుతాం అన్నారు. కరోనా ఉన్న రెండేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం గంజాయి కట్టడిని పూర్తిగా వదిలేసిందని విమర్శించారు.. ఏడేళ్ల బాలుడు కూడా గంజాయి వినియోగించే పరిస్థితి.. అందుకే మేం సీరియస్ గా తీసుకున్నాం. డిపార్ట్‌మెంట్‌లో కూడా ఇంటర్నల్ ఇంటెలిజెన్స్ పెట్టుకుంటాం. గంజాయి సాగు విషయంలో ఏ పార్టీ వాళ్లు ఉన్నా ఊపేక్షించం.. కఠిన చర్యలు ఉంటాయి. గంజాయిపై ప్రభుత్వం యుద్ధం మొదలైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపుడి అనిత వెల్లడించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో గంజాయి నియంత్రణకు ఏర్పాటుచేసిన ఉపసంఘం సమావేశం అయ్యింది. మంత్రులు అనిత, సంధ్యారాణి, లోకేశ్ తదితరులు, అధికారులు చర్చించారు. గంజాయి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. ఇదివరకు స్పెషల్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు అనేక బాధ్యతలు అప్పగించడం వల్ల గంజాయిపై ప్రత్యేక దృష్టిని సారించలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించిందని వెల్లడించారు. ఇందులో రాష్ట్రస్థాయిలో ఐజీ స్థాయి అధికారిని, జిల్లా స్థాయిలో ఎస్పీని నియమించి వారికి ప్రత్యేక సిబ్బందిని అందజేసి పదిరోజుల్లో కార్యచరణ ప్రారంభిస్తామని అన్నారు. ప్రస్తుతం గంజాయి నిర్మూలనకు జిల్లా స్థాయిలో ఉన్న టోల్ ఫ్రీలు కాకుండా రాష్ట్రస్థాయిలో ఒకే టోల్ ఫ్రీ నంబర్‌ను వారం రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. గంజాయి విక్రయిస్తున్న వారినే కాకుండా సరఫరా చేస్తున్న వారిపై , సాగు చేస్తున్న వారిపై దృష్టిని సారిస్తామని ఆమె అన్నారు. గంజాయి నిర్మూలనకు వందరోజుల పాక్షిక ప్రణాళిక, రెండు సంవత్సరాల్లో పూర్తిగా నిర్మూలనకు లాంగ్ టర్మ్ ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గంజాయి నిర్మూలన సామాజక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ నిర్మూలన కంటే నియంత్రణ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- అంగన్వాడి టీచర్లు మహిళా పోలీసులకు అవగాహన
- ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సావిత్రమ్మ
- ఓఎస్డి అడ్వకేట్ మాధవి లత






దువ్వూరు, సూర్య వాస్తవం : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఐసిడీఎస్ చాపాడు ప్రాజెక్టు సిడిపిఓ సావిత్రమ్మ, ఓఎస్డి అడ్వకేట్ మాధవిలత లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కోదండరామ స్వామి దేవాలయం నందు భారతీయ న్యాయ సంహిత చట్టాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీలు, మహిళ పోలీసులు, సూపర్వైజర్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చాపాడు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ సావిత్రమ్మ ఓఎస్డి అడ్వకేట్ మాధవి లత లు హాజరై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న మహిళలకు, విద్యార్థినులకు సమాజంలో జరిగే నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు వీలుగా అంగన్వాడీలు, మహిళా పోలీసులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్త నేర చట్టాలపై గ్రామీణ ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ కొత్త చట్టాలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చినట్లు చెప్పారు. గ్రామాల్లో జరిగే సమస్యలపై ప్రతి వారం పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. తద్వారా గ్రామాల్లో నేరాలు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఐసిడిఎస్ ఎన్నో కార్యక్రమాలు చేపడు తోందన్నారు. బాల్య వివాహాలను కూడా ఆరికట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు వరలక్ష్మి సౌజన్య మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఫ్లెక్సీ పై పేడ కొట్టిన అగంతకులు

శాంతిపురం, సూర్య వాస్తవం: మండల పరిధిలోని కడపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెంచిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీ పై బుధవారం రాత్రి కొంతమంది అగంతకులు పేడతో కొట్టిన సంఘటన చోటుచేసుకుంది. అదే రోజు అక్కడ పలువురు వైసిపి నాయకులు జన్మదినోత్సవ వేడుకలను జరుపున్నారు. గురువారం ఉదయం పలువురు గ్రామస్తులు టిడిపి నాయకులు దీనిని గమనించి రాళ్ళబుదుగురు పోలీసులకు, ఆ పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పై పంచాయతీ కార్యదర్శి సైతం పోలీసులు కు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.ఈ సంఘటనకు సంబంధించి రాళ్ళబూదుగూరు పోలీసులు ఇద్దరు అనుమానిత వైసీపీ నేతలను స్టేషన్కు పిలిపించి విచారించినట్టు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి పూర్వపరాలు దర్యాప్తులో తేలవలసి ఉంది.




## ఏరియా హాస్పిటల్ కు మౌలిక వసతులు కల్పించాలని వినతి



గుంతకల్ , సూర్య వాస్తవం : భారతీయ జనతా పార్టీ గుంతకల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో గుంతకల్ 100 పడకల ఏరియా హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో వద్ద గొడవలు జరగకుండా పోలీస్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్థానిక డీఎస్పీకు వినతి పత్రం సమర్పించారు. గుంతకల్ లో వంద పడకల ఏరియా హాస్పిటల్ చికిత్స కోసం పేద ప్రజలు రోజుకు 500 నుండి 600 వరకు వస్తుంటారు ప్రమాదం ,ఆత్మహత్య, , ఇలా రకరకాల పేషెంట్ బంధువులు వస్తుంటారు వారు అక్కడ గొడవ పడుతూ ఒకరు కొట్టుకుపోవడం చూసి అక్కడ వచ్చే పేషెంట్లు గానీ వారి బంధువులు గాని భయాందోళనకు గురవుతున్నారు, గత మూడు రోజుల నుండి హాస్పిటల్ ప్రాంతంలో గొడవలు జరుగుతున్నాయి అక్కడ ఉన్నటువంటి సెక్రటరీ గార్డులు చూస్తూ ఉండడం తప్ప ఏమి చేయలేకపోతున్నారు హాస్పిటల్ పక్కన ఉన్నటువంటి పోలీస్ ఔట్సోర్సింగ్ ఆఫీసు గత ప్రభుత్వంలో అక్కడ ఏర్పాటు చేశారు.గాని ఎటువంటి ఉపయోగాలు లేకుండా పోతుంది మూతపడింది.వాటిని ఇప్పటికైనా అధికారులు స్పందించి పోలీస్ అవుట్సోర్సింగ్ కార్యాలయమును పునర్ నిర్మించాలని ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంతంలో జరుగుతున్నటువంటి భయాందోళన పరిస్థితి నుండి పేషెంట్లు గానీ బంధువులు గాని వారికి భద్రత కల్పించాలని కోరుతూ డిఎస్పీ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగుంది విజయలక్ష్మి , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు జేసీ వెంకటేశ్వర్లు, సతీష్ చౌదరి, పట్టణ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి పట్టణ కార్యదర్శి తిమ్మప్ప, పట్టణ కార్యవర్గ సభ్యుడు జయరాం తదితరులు పాల్గొన్నారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# మోస పూరిత హామీలతో సీఎం అయిన చంద్రబాబు

- రైతు భరోసా, తల్లికి వందనం ఎప్పుడు?
- దాడులను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు
- ఇలాగే జరిగితే యాక్షన్ కు రియాక్షన్ తప్పదు
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న పోలీసులు
- ప్రజా వ్యతిరేకతతో వైసీపీ ఓడిపోలేదు
- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



నెల్లూరు, సూర్య వాస్తవం : మోస పూరిత హామీలతో చంద్రబాబు నాయుడు సీఎం అయ్యారని వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరులో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జైలులో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో వ్యతిరేకతతో వెసీపీ ఓడిపోలేదని, మోసపూరిత హామీలో 10శాతం ఓట్లు అటువైపు మారి ఓడిపోయామన్నారు. చంద్రబాబుకు ఓటు వేయలేదని ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. కులమతాలు చూడకుండా సంక్షేమం అందించామని స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేసే రాజకీయాలు చేయాలి. కానీ, దౌర్జన్యం సరికాదన్నారు. చంద్రబాబుకు ఓటు వేయలేదని ఆస్తులను వైఎస్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారన్నారు. పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపించారు. ఇలాగే జరిగితే యాక్షన్ కు రియాక్షన్ తప్పదని హెచ్చరించారు. ప్రజలకు మంచి చేసి వైసీపీ ఓడిపోయిందని జగన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు మోసపూరిత హామీలకు ఓటర్లు ఆకర్షితులయ్యారన్నారు. 'ఖరీఫ్ మొదలైనా రైతు భరోసా కింద రూ.20వేలు ఇవ్వలేదు. స్కూళ్లు ప్రారంభమయ్యాయి. ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15వేలు ఇస్తామన్న తల్లికి వందనం ఏమైంది? 18ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.1,500 డబ్బు ఎప్పుడిస్తారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. ఇవేమీ చేయకుండా ఆస్తుల ధ్వంసంపై సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిపెట్టారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మండిపడ్డారు.

## జైలులో పిన్నెల్లిని పరామర్శించిన వైఎస్ జగన్

వైసీపీ అధినేత వైఎస్ జగన్ నెల్లూరులో పర్యటిస్తున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి జిల్లాకు రావడంతో నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం సెంట్రల్ జైలులో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జగన్ పరామర్శించారు. పార్టీపరంగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కారంపూడి సీఐ నారాయణ, టీడీపీ నేత శేషగిరిరావుపై దాడి కేసుల్లో పిన్నెల్లికి కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.


# పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తాం : మంత్రి పొంగూరు నారాయణ




అమరావతి (సూర్య వాస్తవం) : రాష్ట్రంలో ఉన్న 20 పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులను మెరుగు పర్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ మేరకు సంబందిత సంస్థల అధికారులతో నేడు సమీక్ష నిర్వహించి వాటి ఆర్థిక స్థితిగతులు, మౌలిక వసతుల మెరుగుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 పట్టణ స్థానిక సంస్థలు ఉన్నాయని, వీటిలో మండపేట మున్సిపాలిటీ మినహా మిగిలిన 122 పట్టణ స్థానిక సంస్థలు పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో వస్తున్నాయని, ఇవి అన్నీ రాష్ట్ర విస్తీర్ణంలో 85 శాతం మేర విస్తరించి ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక సిఆర్డిఏ, 20 పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నాయని, వాటి పరిధిలో ఉండే లేఅవుట్లలో విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, పార్కులు, మురుగునీటి పారుదల వ్యవస్థలు ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఆయా సంస్థల నిధులను కూడా గత ప్రభుత్వం డైవర్టు చేసి పలు రకాలుగా వినియోగించుకోవడం వల్ల లేఅవుట్లలో మౌలిక వసతులు మెరుగు కాకపోవడమే కాకుండా ఆయా సంస్థలు నిర్వీర్యం అయ్యే దశకు చేరుకున్నాయన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పట్టణాభివృద్ధి సంస్థల పునరుత్తేజానికి, పనితీరును మెరుగు పర్చే విధంగా పలు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు. నెల్లూరు, కడప లేఅవుట్లలో అవకతవకలు జరిగినట్లుగా గుర్తించి విచారణా కమిటీని వేయడం జరిగిందని, ఆ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే అవకతవకలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా తణుకులో టిడిఆర్ బాండ్ల జారీలో పెద్ద ఎత్తున అవకతవకవలు జరిగాయని, నిజానికి రూ.36 కోట్ల విలువైన టిడిఆర్ బాండ్లను జారీ చేయాల్సి ఉండగా రూ.700 కోట్లకు పైబడి టిడిఆర్ బాండ్లను జారీచేయడం జరిగిందన్నారు. ఫలితంగా బాండ్లు కొన్న వారు పలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుచున్నదన్నారు. ఈ విషయంపై కూడా పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎం.ఐ.జి. గృహాల నిర్మాణ పనులు కూడా ఆర్థిక సమస్యల వల్ల వివిధ దశల్లో నిలిచిపోయాయని, ఈ సమస్యను కూడా పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు త్రాగు నీరు అందించడంతో పాటు ముగునీటి పారుదల పైపులు, ముగురు నీటి శుద్ధి ప్లాంట్లు, వరద నీరు పారుదల కాలువలు ఏర్పాటు పనులను చేపట్టడం జరిగిందన్నారు. దీనికోసం ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ద్వారా రూ.5,300 కోట్లు కేటాయించామన్నారు. అయితే ఈ నిధుల్లో గత ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లను మాత్రమే వెచ్చించి మిగిలిన నిధుల వినియోగానికి రాష్ట్ర వాటాను కేటాయించకుండా నిరుపయోగంగా వదిలేసిందన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయి ఉంటే కనీసం 50 శాతం మున్సిపాలిటీల్లో త్రాగునీటి సమస్య ఉండేది కాదన్నారు. గత నెలాఖరు కల్లా ఆ ప్రాజక్టు అమలు గడువు కూడా ముగిసిందన్నారు. ఈ ప్రాజెక్టు క్రింద మిగిలిన నిధులను ఉపయోగించుకునేందుకు ప్రాజెక్టు కాలపరిధిని పెంచాలని కోరుతూ ఏషియన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు కు లేఖ వ్రాయడం జరిగిందన్నారు. ఈ పథకాలు అన్నింటినీ పున: ప్రారంభించేందుకు త్వరలో తగు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

# రైతులకు బకాయిలు చెల్లింపు కోసం రూ.వేయి కోట్లు విడుదల

## – మీడియా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



అమరావతి (సూర్య వాస్తవం) : దేశంలో ఎక్కడా జరగని విధంగా గత ప్రభుత్వ హయాంలో బియ్యం అక్రమ రవాణా జరిగిందని, కాకినాడ పోర్టును అడ్డాగా మార్చుకొని మాజీఎమ్మెల్యే కుటుంబం భారీ అవినీతికి పాల్పడిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మాజీ ఎమ్మెల్యే కుటుంబం బియ్యం మాఫియాను పెంచి పోషించిందన్నారు. వారం రోజుల్లో రూ. రూ.159 కోట్లు విలువైన 35,404 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. పేదల పొట్ట కొట్టి.. కోట్లు దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వ్యవస్థ ప్రక్షాళన జరిగే వరకు తనిఖీలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. ప్రతి జిల్లాలో తనిఖీలు చేపట్టి బియ్యం మాఫియాను నిర్మూలిస్తామని అన్నారు. గత అరాచక పాలనలో రైతులు చితికిపోయారని, రైతుల నుంచి సేకరించిన ఆహారధాన్యాలకు సకాలంలో బిల్లులు చెల్లించలేదని అన్నారు. రైతుల బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ. 1000 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గురువారం, విజయవాడ కానూరులోని పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో మనోహర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ “ఐదేళ్ల గత దురాగత పాలనలో రైతులు అన్ని విధాలా చితికిపోయారు. పంట పండించి నలుగురికీ అన్నం పెట్టే రైతుని నిస్సహాయ స్థితిలోకి గత ప్రభుత్వం, నాయకులు నెట్టేశారు. ఏటా కన్నీటితో బకాయిల కోసం ఎదురుచూపులు చూసే దుస్థితికి తెచ్చారు. రైతుల వద్ద కొన్న ఆహార ధాన్యాలకు చెల్లించాల్సిన మొత్తం పూర్తిగా బకాయిలు పెట్టి రైతు ధైర్యం కోల్పోయేలా చేశారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ ని రూ.36,300 కోట్ల అప్పుల పాలు చేశారు. అప్పు చేసినా రైతులకు చెల్లింపులు చేయాలని. రైతాంగానికి రూ.1,659 కోట్లు బకాయిలు వదిలేశారు. ఆహార భద్రత కల్పించే పౌరసరఫరాల శాఖను అప్పులపాలు చేశారు. రైతులను ఆదుకోవాల్సింది పోయి బకాయిలు వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలి. రైతుల దగ్గర కొన్న ధాన్యానికి మా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించాము. గౌరవ ముఖ్యమంత్రి స్పందించి రైతులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో తొలి విడతగా రూ. వెయ్యి కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరు చేశారు. మొదట ఈ రూ. వెయ్యి కోట్లు రైతులకి ఇచ్చే ప్రక్రియ ప్రారంభిస్తాం. ముందుగా ధాన్యం ఎవరి వద్ద సేకరించారో గుర్తించి ప్రణాళికాబద్దంగా బకాయిలు చెల్లిస్తాం. పశ్చిమ గోదావరి జిల్లాకు రూ.565.95 కోట్లు, తూర్పు గోదావరి జిల్లాలో రూ.121.96 కోట్లు, కోనసీమ జిల్లాకు రూ.163.59 కోట్లు, కాకినాడ జిల్లాకు రూ.21.92 కోట్లు, ఏలూరు జిల్లాకు రూ.19.96 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.6.61 కోట్ల చొప్పున చెల్లించనున్నాం. సుమారు 50 వేల మంది రైతులకు ఉపశమనం కలిగేలా చర్యలు చేపట్టాం. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో స్పందించబట్టి రైతులకు తక్షణ సాయం అందచేయగలుగుతున్నాం. ఇబ్బందికర పరిస్థితుల్లోనూ రైతు సంక్షేమానికే మా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని గుర్తించాలి. రైతులకి మిగిలిన బకాయిలు కూడా కొద్ది రోజుల్లో చెల్లిస్తాం. దీంతోపాటు మరో రూ.2 వేల కోట్ల బకాయిలు బ్యాంక్ ఆఫ్ బరోడాకి కూడా ఇటీవలే చెల్లించాము. వచ్చే మార్చి 31 నాటికి మరో రూ. 10 వేల కోట్లు బకాయిలు తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. బ్యాంకుల నుంచి కూడా సహాయం కోరుతున్నాం. ఒక మార్పు తీసుకురావాలని మేము చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం, నిత్యవసర సరుకులు కచ్చితంగా నాణ్యతతో ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టబోతున్నాం. తూకంలో తేడా వచ్చినా, సరుకు పక్కదోవ పట్టించాలని చూసినా ఎవర్నీ వదిలే ప్రసక్తే లేదు. సమీక్షా సమావేశం అనంతరం ఈ నెల 251 స్టాక్ పాయింట్స్ లో తనిఖీలు జరిగాయి. జిల్లా యంత్రాంగం కూడా పంపిణీ సక్రమంగా చేస్తున్నారా లేదా చూడాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి కార్డు దారుడికి బియ్యం చేరవేసే కార్యక్రమం చేపట్టాలి. రాబోయే రోజుల్లో ప్రజా పంపిణీ వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకువస్తాం. వ్యవస్థల్లో ఉన్న వారు కూడా ఆ మార్పు చూపాలి. అంతా నిజాయితీగా పని చేయాలన్నారు.

# అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం

## కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా



విజయవాడ, సూర్య వాస్తవం: విజయవాడలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా మాట్లాడుతూ... నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శణీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహొజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతాళ రమేష్, ఆహ్వాన కమిటీ సభ్యుడు హాజీ హుస్సేన్ భాష ,కడప టిడిపి యువ నాయకుడు అబ్దుల్, రాష్ట్ర ఖురేషి సంఘం నాయకులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పత్తికొండలో మొదలైన వినాయక చవితి సందడి



పత్తికొండ రూరల్ ( సూర్య వాస్తవం) : వినాయక చవితి పండగ సమీపిస్తుండటంతో పత్తికొండలో కళాకారులు విగ్రహాల తయరీని వేగవంతం చేశారు. రకరకాల ప్రతిమలు తయారు చేస్తున్న వినాయక విగ్రహాలకు తయారీదారులు నరసింహులు , గోవిందు, రామచంద్ర, వెంకటేశ్వర్లు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే సిద్ధమైన విగ్రహాలు వివిధ రూపాల్లో చూపరులకు కనువిందు చేస్తున్నాయి. రెండు అడుగుల ఎత్తు వినాయకుడి నుంచి మొదలుకొని 12 అడుగుల ఎత్తు లంబోదరుడి వరకు విగ్రహాలను తయారు చేస్తున్నారు. అలాగే ఆర్డర్ల ద్వారా విగ్రహాలను తయారు చేయించుకునే వారు కొన్ని రోజుల ముందే కొంత నగదు అడ్వాన్స్ ఇచ్చి తమకు నచ్చే ఆకృతిలో విగ్రహాలను తయారు చేస్తామని అంటున్నారు కళాకారులు

# ప్రజారోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటాం

ఏలూరు (సూర్య వాస్తవం) : ప్రజారోగ్యంపట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని రాష్ట్ర సమాచార,గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి అధికారులను హెచ్చరించారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలోని చాట్రాయి మండలం చీపురుగూడెంలో విష జ్వరాలు ప్రబలడంతో మంత్రి పార్థసారథి గురువారం గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ప్రజల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని,ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వారిని ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాలలో పారిశుధ్య పరిస్థితులు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు.గ్రామాలలో ఎక్కడైనా మురుగునీరు,చెత్త నిల్వలతో అపరిశుభ్ర పరిస్థితులు ఉంటె సంబంధిత పంచాయతీ కార్యదరులదే బాధ్యతన్నారు.అపరిశుభ్ర పరిస్థితుల కారణంగా దోమలు పెరిగి విష జ్వరాలు ప్రబలుతాయని,అధికారులు ఎప్పటికప్పుడు రోడ్లపై చెత్త లేకుండా చూడాలని,డ్రైనేజ్ లో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.



# ఈ తరం యువతకు ఆదర్శనీయం.. అల్లూరి సీతారామరాజు

## – జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్

కడప, సూర్య వాస్తవం: స్వాతంత్ర్య సమరయోధులు, మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయం అని.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. కలెక్టర్ స్పందన హాలులో స్టెప్ మరియు పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తో పాటు.. స్టెప్ సీఈవో సాయి గ్రేస్, డిటిసి మీరా ప్రసాద్, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి, మల్లికార్జున లు ముఖ్య అతిధులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శనీయం అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరువరాదని, ఆయన ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది జులై 4వ తేదీని అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. అంతకుముందు సమావేశానికి ఆహాజరైన ముఖ్య అతిధులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వల గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వెంకట్రావు, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

- మన్యం వీరుడు అల్లూరి దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి
- అల్లూరి సీతారామరాజుకు ఘనంగా నివాళులు.. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్

అన్నమయ్య , సూర్య వాస్తవం: స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తి. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి కలెక్టరేట్లో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులకు అండగా నిలిచి.. బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప, కలెక్టరేట్ ఏఓ గోవింద్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ జెండాను మోసిన భుజాలను గుర్తించండి..

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం



రైల్వే కోడూరు, సూర్య వాస్తవం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం రైల్వే కోడూరులో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడి జెండాలు మోసిన పేద భుజాలను గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సయ్యద్ మెహతాజ్ బేగం విన్నవించారు. పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే అని ఆమె గుర్తు చేశారు. అటువంటి కార్యకర్తలను సోషల్ మీడియా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎవరైతే పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారో, అవమానాలు భరించి, చిరిగిన చొక్కాలతో పార్టీ జెండాను భుజస్కంధాలపై మోసిన కార్యకర్తలను గుర్తించాలని ఆమె విన్నవించారు. పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇన్చార్జిల ఎమ్మెల్యేల నాయకుల చుట్టూ అసలు పార్టీ జెండాలు మోయనివారు, ఐదేళ్లు పాటు పార్టీ గడప తొక్కనివారు, ఇప్పుడు మెరిసే ఖద్దరు చొక్కాలు వేసుకుని అన్ని తామే చేసామని ఇన్చార్జిల, నాయకుల, ఎమ్మెల్యేల చుట్టూ కొందరు దద్దమ్మలు ప్రగల్భాలు పలుకుతూ తిరుగుతున్నారని దయచేసి వారందరినీ దూరం పెట్టి పార్టీ కార్యకర్తను అక్కున చేర్చుకోవాలని వినతి చేశారు. పార్టీ జెండా పట్టేది కార్యకర్త, పార్టీ బ్యానర్లు కట్టేది కార్యకర్త, పార్టీని ప్రజల్లోకి తీసుకొని వెళ్లేది కార్యకర్త, పార్టీకి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించేది కార్యకర్త, నాయకులకు జేజేలు కొట్టేది కూడా కార్యకర్త, అటువంటి కార్యకర్తలను స్వాగతించాలని అని ఆమె అన్నారు. అలాగే ఆనాడు తెలుగుదేశం వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్న మాటలను గుర్తు చేస్తూ కార్యకర్తలు లేనిదే నాయకులు పార్టీలు లేవని ఆయన చెప్పిన మాటలను ప్రతి నాయకుడు ఎమ్మెల్యేలు మంత్రులు గుర్తు చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జీవితం.. ఆదర్శనీయం

## – ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి

అనంతపురం, సూర్య వాస్తవం: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయమని అనంతపురం ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి అన్నారు. అనంతపురం బుడ్డప్ప నగర్ లోని శిశుగృహ, బాలసదన్ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీడీ మాట్లాడుతూ.. నేటి సమాజానికి.. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరువరాదని కోరారు. అల్లూరి ధైర్య సాహసాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలోహొఅల్లూరి సీతారామరాజుహొ ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, అందుకోసం తన ప్రాణాలర్పించిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడని అభివర్ణించారు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే చాలా వనరులతో హొబ్రిటీషుహొసామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొట్టి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రతి ఏడాది జులై 4వ తేదీని అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. అంతకుముందు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నోడల్ ఆఫీసర్ వనజాక్షి, సఖి – వన్ స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి, డీవీసీ విభాగం లీగల్ కౌన్సెలర్ నర్మద, డీసీపీఓ మంజునాథ మాట్లాడారు. అల్లూరి జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శిశుగృహ మేనేజర్ దీప్తి, బాలసదనం సూపరింటెండెంట్ నేతాజీ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, ఐసీపీఎస్ ఉద్యోగులు చంద్రకళ, సంధ్య, వసంత, వెంకట్, సమీర్, చైల్డ్ లైన్ సిబ్బంది సుహాసిని, హెూం గార్డులు మల్లికార్జున, భారతి, అటెండర్ బాషా, శిశుగృహ, బాలసదనం సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర పండుగగా అల్లూరి సీతారామరాజు జయంతి

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు

మైదుకూరు, సూర్య వాస్తవం :ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన కళాశాలలో జులై 4 న ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరిగింది. రామరాజు అల్లూరి సీతా రామరాజు గా మన్యం వీరుడై స్వాతంత్ర సమరోద్యమంలో 27 సంవత్సరాల వయసులోనే ప్రాణత్యాగం చేశారని ఉన్నత భావాలు కలిగి ఆదివాసి బడుగు బలహీన వారి మధ్య తిని పెరగడమే కాక, బానిస సంఖ్యల మధ్య ప్రజలు పడుతున్న కష్టాలకు చలించి బ్రిటీష్ వారిని తరిమి వేయటంలో విప్లవ వీరుడుగా తోటి అనుచరులతో కలిసి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాలించారని తెలియజేశారు. ఆంగ్ల అధ్యాపకులు రాధా రామ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజును బంధించుటకు నాలుగు మిలియన్ రూపాయలు హెచ్చించిన బ్రిటిష్ ప్రభుత్వ చేతకాక ఆయనను అక్రమంగా నిర్బంధించి ప్రాణాలను లెక్కచేయక బ్రిటిష్ వారికి ఎదురెల్లి తన చాతిని చూపించిన ధైర్యశాలి అని మరియు తన ప్రతి రక్తపు బొట్టు మరో సీతారామ రాజై బ్రిటిష్ వారిని అంతమందిస్తుంది అని శపథం చేసిన వ్యక్తి మన్యం వీరుడని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భగవద్గీతలోని పునరపి మరణం పునరపి జననం అన్న విధంగా సీతారామ





రాజు ప్రాణాలను లెక్కచేయక బ్రిటిష్ వారికి ఎదురెల్లి పోరాడిన వీరుడని కొనియాడారును. అనేక స్వాతంత్ర సమరయోధులను మరియు వీరసావా సావర్కర్ లాంటి వారిని తలుచుకొని స్వాతంత్ర ఘట్టంలో వారి సేవలను కొనియాడారు. తెలుగు అధ్యాపకురాలు అనురాధ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని దేశభక్తి పెంచుకోవాలని, దేశం కోసం తమ వంతు కృషిగా చక్కటి విద్యతోపాటు కళాశాలకి మరియు తమ గ్రామాలలో ఉన్నటువంటి సామాజిక రుగ్మతలను తొలగించుటకు కంకణ బత్తుల తోటి వారితో కలిసి సామాజిక సేవలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి, సుబ్బరాయుడు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి డాక్టర్ నరసింహారావు, చిన్న రాయుడు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి పోరాడిన వ్యక్తి వంగవీటి మోహన రంగా

- రాష్ట్రంలో ఎల్లప్పుడు గుర్తింపు పొందే నాయకుడు.
- కృష్ణాజిల్లాకి వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలి

గుంతకల్లు ప్రతినిధి (సూర్య వాస్తవం) : నిరంతరం ప్రజలతో మమేకమై. నమ్మిన వారి కోసం ప్రాణం ఉన్నంతవరకు పనిచేసిన వ్యక్తి.వంగవీటి మోహన రంగా 77వ, జయంతి. అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం లో గతంలో ఏ నడుములే విధంగా ఈ సంవత్సరం రంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవడం .ఈ సందర్భంగా రంగా అభిమానులు యువత పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వంగవీటి మోహన రంగా రాయలసీమ యూత్ అధ్యక్షుడు బుర్ర అఖిల్ రాయల్ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా గుంతకల్ శ్రీ కృష్ణదేవరాయ సర్కిల్ నందు పూలమాల సమర్పించి, పాలాభిషేకం, కేక్ కటింగ్ మరియు అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది అలాగే యువత పెద్ద ఎత్తున పాల్గొని వంగవీటి రంగా మీద ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఉద్దేశించి జనసేన పార్టీ నాయకుడు వాసగిరి మణికంఠ మాట్లాడుతూ. ప్రధానమంత్రి. ముఖ్యమంత్రి.. కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా విగ్రహాలు ఉన్న ఏకైక నేత, జైలు గోడల మధ్య నిలబడి... ఇండియాలో శాసనసభ్యుడిగా గెలిచిన ఏకైక



మగాడు, పేదల అభ్యున్నతికి పాటుపడిన... దమ్మున్న నాయకుడు బెజవాడ బెబ్బులి, జనహృదయనేత స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. అంతేకాక ఆయన పేరు ఒక ప్రభంజనం, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజల సమస్యలకోసం ప్రాణాలను తృణప్రాయంగ వదిలేసిన పోరాట వీరుడు.. గుంటనక్కల గుండెల్లో నిద్రించిన బెజవాడ బెబ్బులి, మీ స్ఫూర్తి మాకు ఆదర్శం మా దైవం ఇవే మా నీరాజనాలు.... వంగవీటి మోహన రంగా. జనసేనాని పవన్ కళ్యాణ్ రూపంలో ప్రజల మధ్యలోనే ఉన్నాడని ఆయన ఆశయ సాధనకై నిరంతరం పోరాడుతూనే ఉంటారు రాష్ట్రంలో నిన్ను కలుపుకొని పోయి నిరంతరం ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారంటే రంగా గారు మాత్రమే పార్టీలకు అతీతంగా ఉండి. నిలిచిన వ్యక్తి కోసం ఇప్పుడున్న అభిమానులు గాని సంఘం నాయకులు గానీ రంగాకు చెడ్డ పేరు రాకుండా మంచిగా ఉంటే అందరికీ బాగుంటుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో అభిమానులు జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బలిజ సంఘం అధ్యక్షుడు పులా రమణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు నరేంద్ర రాయల్, ఉపాధ్యక్షులు హంపి రాయల్, జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్ , జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు దాదు, గాజులు రాఘవేంద్ర, సుబ్బయ్య, సుంకర నాగరాజు, మోహన్ రాయల్ నంద రాయల్, పవన్ రాయల్, ప్రవీణ్ సాయి, ధనరాజ్ రాజేష్ ప్రవీణ్, కురువ ఈశ్వర్, విజయ్ పునీత్, సంతోష్ కిషోర్, దర్శన్ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామరాజుకు ఘన నివాళులు : ఎమ్మెల్యే అమర్ నాధ్ రెడ్డి



రాజంపేటటౌన్ , సూర్య వాస్తవం : విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాజంపేట ఆర్ . బి బంగ్లా సమీపంలోని అల్లూరి సీతారామరాజు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ వీరుడు, అగ్గిపిడుగు, స్వాతంత్ర సమరయోదుడు అల్లూరి సీతారామరాజు ఆనాడు ఆంగ్లేయులతో తుపాకులతో పోరాటం చేసి పోరాడి మన దేశానికి స్వాతంత్రం తీసుకుని రావడం జరిగింది. మనం కూడా ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పోలి మురళీ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సుబ్బరాజు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భాస్కర్ రాజు, పెద్దకారంపల్లి ఎంపీటీసీ బాబు, పెద్దకారంపల్లి సర్పంచ్ సుబ్బరాజు, సుబ్బరాజు, మున్సిపల్ కౌన్సిలర్ లు నవీన్ శెట్టి, వద్దే రమణ, సుబ్బారామిరెడ్డి,పట్టణ కన్వీనర్ కృష్ణా రావు,బీసీ సంగం నియోజకవర్గ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ దండు గోపీ, జడ్పీటీసీ దాసరి పెంచలయ్య, చికెన్ శ్రీను, మదనగోపాలపురం ఎంపీటీసీ మధు, రెడ్డయ్య, మహిళా నాయకురాలు మిరియాల సురేఖ, సుజాత మరియు క్షత్రియ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీరును సరఫరా చేయండి. . .

## ప్రజల ప్రాణాలు కాపాడండి : సిపిఎం



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం): అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా వాంతులు, విరేచనాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్ లో వందల మంది వైద్యం చేయించుకుంటున్నారని అనంతపురం నగరానికి వస్తున్న మంచినీటిని శుద్ధి చేయడంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని సిపిఎం పార్టీ నగర నాయకులు గురువారం నాడు మున్సిపల్ మేయర్ కి సిపిఎం పార్టీ ఒకటి నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు .అనంతపురం నగరంలో సరఫరా అవుతున్న మంచినీరు పైప్ లైన్ లీకు అయ్యి మురికి కాలంలో నీరు కలిసి కలుషితమైందని ఈ నీరు త్రాగడం తో వాంతులు విరేచనాలు అవుతున్నాయని తెలిపారు. దీనిని అరికట్టడంలో మున్సిపల్ అధికారులు చొరవ చూపడం లేదని విమర్శించారు. మున్సిపల్ అధికారులు కలుషితమైన నీరును ఎక్కడ టెస్టింగ్ కూడా చేసిన పాపాన పోవడం లేదని విమర్శించారు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు ఎక్కడ మంచినీరు కలిసినదో కనిపెట్టలేకపోతున్నారని విమర్శించారు ప్రజలు ప్యూరిఫైడ్ వాటర్ అని వాటర్ ప్లాంట్ దగ్గర తెచ్చిన నీరు కూడా కలుషితమై ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని మున్సిపల్ అధికారులు మాత్రం వీటిపట్ల చూచి చూడనట్టు వ్యవరిస్తున్నారని తెలిపారు. కనీసం మున్సిపల్ అధికారులు ప్రజలు దయేరియా నుండి కాపాడుకోవడం కోసం అవగాహన కూడా కల్పించడం లేదని ,ఇంత ఇబ్బందులు పడుతున్న పత్రికల ద్వారా గాని, కరపత్రాల ద్వారా గాని, మైకుల ద్వారా గాని ప్రచారం చేయడం చేయడం లేదని తెలిపారు ముద్దలాపురం దగ్గర ఉన్న స్టోరేజ్ ట్యాంక్ లో క్లీన్ చేయక చాలా రోజులు అవుతుందని పత్రికల వాళ్ళు తెలుపుతున్న శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు అనంతపురం నగరంలో వాంతులు వీరేచనాల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు .లేకుంటే భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు .ఈ సందర్భంగా నగర మేయర్ వసీం , డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి స్పందిస్తూ తచ్చనమే అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామని, ఎక్కడైనా పైపులు లీకై నీరు కలుషితము అవుతుంటే బాగు చేయిస్తామని తెలిపారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి, నగర నాయకులు వెంకటనారాయణ, బాలకృష్ణ, మసూద్, వెంకటేశు ,నూరుల్లా, ఆటో యూనియన్ శివ ,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే నీతి అభియోగ్ లక్ష్యం







లక్కిరెడ్డిపల్లె, సూర్య వాస్తవం : జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీతి అభియోగ్ కార్యక్రమం ప్రవేశపెట్టారని డిఆర్డిఏ పిడి మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ పేర్కొన్నారు. సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక జడ్పీ హైస్కూల్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలను ఆర్థికంగా సామాజికంగా మానసికంగా అభివృద్ధి బాటలో నడిపించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీతి అయోగ్ కార్యక్రమం ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం జూలై 4వ తేదీ నుంచి సెప్టెంబర్ నెల ఆఖరి వరకు దారిద్ర రేఖకు దిగువనున్న వారి స్థితిగతులను 40 అంశాలపై ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయా గ్రామాలకు కేటాయించిన అధికారులు ఆ గ్రామంలో సమస్యలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. డిఎంహెచ్ ఓ కొండయ్య మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సిబ్బంది పర్యవేక్షించి గర్భవతులను గుర్తించి గర్భం దాల్చిన వెంటనే ఆ మహిళ పేరుతో రిజిస్ట్రేషన్ చేయిస్తే ఆమె ప్రతినెల అందాల్సిన టీకాలు మందులు సకాలంలో అందిస్తామన్నారు. అలాగే గ్రామాలలో రోగాలు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఐ సి డి ఎస్ పి.డి శశికళ మాట్లాడుతూ గర్భవతులకు ప్రభుత్వం అందిస్తున్న న్యూట్రీషియన్ ఫుడ్ ను సక్రమంగా అందించాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు గర్భవతులు 100 శాతం ఫుడ్ అందించాలి అని తెలిపారు. గృహ సందర్శన తప్పనిసరిగా నిర్వహించి గర్భవతులు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను గురించి వివరించాలన్నారు. అంగన్వాడీలు గర్భవతుల పేరు నమోదు చేసినప్పటి నుంచి కాన్పు అయ్యేంతవరకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖల అభివృద్ధి పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో గురు ప్రసాద్, సిడిపిఓ రమాదేవి, ఎంఈఓ లు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకటరెడ్డయ్య, డాక్టర్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం



రాజంపేట, సూర్య వాస్తవం : నీట్ పరీక్ష ల్లో జరిగిన అవకత వకలకు నిరసనగా విద్యార్థి సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బందు విజయవంతమైంది. గురువారం రాజంపేట పట్టణంలోని విద్యా సంస్థలు స్వచ్ఛందంగా సెలవును ప్రకటించాయి. కొన్ని పాఠశాలలను పి.డి.ఎస్.యు , ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు ప్రధానోపాధ్యాయులతో చర్చించి విద్యార్థులను బయటకు పంపించేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహించిన ఎన్ టీ ఏ ఏజెన్సీ రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ బందులో ఎస్ ఎఫ్ ఐ, పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు నాని, సుదర్శన్, యశ్వంత్, ప్రవీణ్, కుమార్, సాయి, ఇమ్రాన్, ప్రసాద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన జెడ్పిటీసీ సభ్యురాలు ప్రభావతమ్మ

కల్యాణదుర్గం, సూర్య వాస్తవం: కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం జెడ్పిటీసీ సభ్యురాలు ప్రభావతమ్మ గురువారం టీడీపీ లో చేరారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ కండువావేసి సాదరంగా ఆహ్వానించారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ
కడప, అనంతపురం, చిత్తూరు

# విద్యార్థులు సంస్కారం అలవర్చుకోవాలి - పోతుగుంట రమేష్ నాయుడు



రాజంపేట, సూర్య వాస్తవం : విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా అలవర్చుకోవాలని విజన్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. గురువారం డిబిఎన్ పల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొని ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ప్రధానమైనదని తెలిపారు. చిన్నారులు ఇంటి వద్ద తమ తల్లిదండ్రులను చూస్తూ వారినే అనుకరిస్తూ పెరుగుతారని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. అలాగే పాఠశాలలో చదివి రెండవ ర్యాంకు, 27వ ర్యాంకు సాధించి ఆదర్శ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు మదాలస, స్వర్ణలత, చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, సరస్వతి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ స్కూల్ ఎదురుగా మురికి నీటి నిల్వ



సిద్ధవటం, సూర్య వాస్తవం : సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో అంగన్వాడి స్కూల్ ఎదుట మురికి నీటి నిల్వ ఉందని అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు గురువారం స్థానిక సర్పంచ్ పిన్నపురెడ్డి సుబ్బమ్మ దృష్టికి తెచ్చారు. ఈ మేరకు సర్పంచ్ అంగన్వాడీ స్కూల్ ఎదురుగా ఉన్న మురికి నీటిని పరిశీలించారు. నీరు నిలువ వల్ల లార్వా ఉత్పత్తి చెంది దోమలతో అల్లాడుతున్నామని సీజన్ వ్యాధులు రాకుండా యుద్ధ ప్రాథమిక దిశగా పనులు చేపట్టాలని అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తెలియజేశారు. గ్రామంలో ఇప్పటికే కొంతమందికి జలుబు దగ్గు వంటి లక్షణాలు ఉన్నాయని వెంటనే చర్యలు తీసుకొని అటు అంగన్వాడి స్కూల్ పిల్లలకు గ్రామస్తులకు ఇబ్బందికరంగా లేకుండా సమస్య పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరారు. సర్పంచ్ మాట్లాడుతూ మురికి నీటి నిల్వ లేకుండా చర్యలు చేపడతామన్నారు.

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రశాంతంగా విద్యా సంస్థల బంద్

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): విద్యార్థి సంఘ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైంది. పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాఠశాలలను అన్నీ తిరుగుతూ విద్యార్థి సంఘాల నాయకులు విద్యా సంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిసంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నీట్, నెట్ లీకుకు కారణమైన ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖమంత్రి రాజీనామ చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యాహక్కులను కాలరాస్తూ, రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందన్నారు. పాఠశాలల మూసివేతను ఆపాలని, యూనివర్సిటీల్లో విద్యార్థులపై అక్రమ కేసులు ఆపాలన్నారు. నీట్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించక పోవడం దారుణమన్నారు. అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ఎస్ఎఫ్ఎఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, డివైఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దేవిడ్జ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ప్రేమ్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకురాలు హరిత, పీఎస్వీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, ఏఐఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు ప్రేమ్, జాకీర్, లింగమయ్య, ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కడప నగర అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప బ్యూరో , సూర్య వాస్తవం: కడప నగర అభివృద్దే తన ముందు ఉన్న ఏకైక లక్ష్యమని, అభివృద్ధి కోసం ఓట్లు వేసి తనను గెలిపించిన వారందరి ఆశయాల కనుగుణంగా పనిచేసి కడప రూపురేఖలు మారుస్తామని, మిగతా నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తానని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం అధ్యక్షతన గురువారం కడప నగరపాలక సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ ఎంవి రామచంద్ర రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్, నగరపాలక అధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. తొలుత కార్పొరేటర్లు మాధవి రెడ్డితో పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు, మాధవి రెడ్డి, చైతన్య రెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం నగర నైసర్గిక స్వరూపాన్ని కమిషనర్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా మాధవిరెడ్డి మాట్లాడుతూ గతంలో కడప నగరం నుంచి ఏ పార్టీ కూడా మహిళలకు పెద్దపీట వేసి చట్టసభలకు పంపలేదని ఆ ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని ఆమె కొనియాడారు. తన భర్త జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యమైందని అన్నారు. తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించినందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానన్నారు. గత ఎనిమిది నెలల నుంచే తనకు నగరంలో ఉన్న సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉందన్నారు. అనంతరం అజెండాలోని పలు అంశాలను చర్చించారు. కాగా తొలుత నగరపాలక సర్వసభ్య







సమావేశానికి వచ్చేసిన ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డికి నగరపాలక అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు భారీగా బాణాసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు.

## సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలు ముగిశాయని.. ఇక రాజకీయాలు ఉండవన్నారు.మేయర్, కార్పొరేటర్లతో కలసి అభివృద్ధి వైపు అడుగులు వేస్తామని తెలిపారు. తొలిసారి నగరపాలక సంస్థ కార్యాలయానికి దగ్గుపాటి వచ్చారు. ఆయనకు మేయర్, డిప్యూటీ మేయర్లు, అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.అంతా కలసి ఐక్యంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. డంపింగ్ యార్డులో అక్రమాలు జరిగాయని తన దృష్టికి వచ్చిందని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. దీనిపై కచ్చితంగా విచారణ జరుగుతుందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు ఇతర సమస్యల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానన్నారు. అన్ని సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# భారత స్వాతంత్ర చరిత్ర లో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు: జిల్లా ఎస్పీ గౌతమిసాలి



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ మరియు పోలీస్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర చరిత్ర లో ఒక మహోజ్వల శక్తి అన్నారు. బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని



కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాల ర్పించాడన్నారు. దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయ వాదం జ్వాలలను రేకెత్తించిందన్నారు. దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, సి.ఐ లు దేవానంద్, సుబ్రమణ్యం, ఆర్ ఐ లు రాముడు, మధు, ఆర్ ఎస్ ఐ లు వెంకటేశ్వర్లు, స్వామినాయక్, గోపాల్, పోలీస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీస్ మినీస్టీరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపి, బి. సూపరింటెండెంట్ ప్రసాద్ మరియు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కకార వేదికలో కలెక్టర్ కు వినతుల వెల్లువ

### – అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రజా సమస్యలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశం



చిత్తూరు/కుప్పం, సూర్య వాస్తవం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం కుప్పం ఎంపీడిఓ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో **600** వినతి పత్రాలు ప్రజలు సమర్పించగా అందులో **436** వినతి పత్రాలు రెవెన్యూ సమస్యలే కావడం విశేషం. మిగిలిన **144** వినతి పత్రాలు వివిధ శాఖలకు సంబంధించి ఉన్నాయి. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన



అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో ప్రజలు ఈ స్థాయిలో సమస్యలు ఎదుర్కొంటున్న విషయం అందులోను రెవెన్యూ పైనే అత్యధికంగా సమస్యలు రావడంపై ఆయన వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగు మండలాల తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్, ఆర్డిఓ జి శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పిఎస్ మునిరత్నం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి పి మనోహర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమన్వయ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, నేతలు సత్యేంద్ర శేఖర్, ప్రేమ్ కుమార్, జిల్లా అధికారులు నాలుగు మండలాల తాసిల్దారులు రెవెన్యూ సిబ్బంది ఇతర నేతలు పాల్గొన్నారు,

# రాష్ట్రంలోని యూనివర్సిటీ లలో నియామకాలు వెంటనే చేపట్టాలి

### -డా.పోతుల నాగరాజు విన్నపం



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో బోధన నియామకాలు రెగ్యులర్ గా చేపట్టకుండా దాదాపు15 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ లలో 3 వేల 500 కు పైబడి టీచింగ్ పోస్టు లు ఖాళీ గా ఉన్నాయి.ఇక అక్కడ చదువు కోవడానికి వచ్చిన విద్యార్థుల కు నాణ్యతతో కూడిన విద్య ఎలా వస్తుందని .ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క నిర్ణయం తీసుకోవడం వలన నియామకాలకు గడ్డుకాలం ఏర్పడింది. ఇప్పటికే అనేక మంది అర్హులైన వారికి వయస్సు కూడా దాటిపోయి పిచ్చి వాళ్లు గా మారే ప్రమాదం ఉంది. నియామకాలు లేకపోతే యూనివర్సిటీ లలో చేరే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందన్నారు.చివరకు ప్రయివేటు యూనివర్సిటీ లలో లక్షల్లో డబ్బులు కట్టి చేరడానికి పోటి పడుతున్నారు. దీని ఫలితంగా కొద్దీ మంది ఆర్థిక ఇబ్బందుల కు గురి అవుతున్నారు. ముక్యంగా పేద మధ్యతరగతి, రిజర్వేషన్ వర్గాల కు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ముఖ్యమంత్రి గమనించాలని ,అంతే గాకుండా పరిశోధన ఆగిపోయింది. విద్యా ప్రమాణాలు దిగ జారీ పోయినాయి. రాష్ట్రం పరువు కూడా పోయిందనీ కేవలము అధికారం మార్పిడి జరుగుతుంది కానీ యూనివర్సిటీ ల భవిష్యత్ ఆందోళన కరంగా తయారు అయింది. ఇలాంటి తరుణంలో అత్యధిక మెజారిటీ తో అధికారంలోకి వచ్చిన మీరు వుడ్ వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీ లలో ఖాళీ లను గుర్తించి నియామకాలు చేపట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు పత్రికాముకంగా విన్నవించుకున్నారు.

# బ్రిడ్జ్ స్కూల్ ను తనిఖీ చేసిన బహుజన చైతన్య వేదిక సభ్యులు



హిందూపురం టౌన్, (సూర్య వాస్తవం):హిందూపురం పరిధిలోని కొటిపి సమీపాన ఉన్న అంబేద్కర్ గురు కులాల బాలికల వసతి గృహలలోని విద్యార్థుల బాగోగులపై బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హైకోర్ట్ న్యాయవాది శివరామ కృష్ణ తన బృందం సభ్యులతో కలసి ఆరాతీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల రోగాల బారిన పడకుండ మరుగుదొడ్లును, పడక గదులను ఎప్పటికప్పుడు శుభ్రపరచి, వారి ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించలని, విద్యార్థుల క్రమం తప్పకుండ సాయంకాలం స్టడీ అవర్స్ నిర్వహించలాని, విద్యార్థులతో వ్యాయామలు చేయించలని, చదువుతో పాడు క్రీడలవైపు కూడ ప్రోత్సహించలాని బహుజన చైతన్య వేదిక నాయకులు ప్రిన్సిపాల్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివ రామకృష్ణ , పెనుకొండ రవికుమార్, హిందూపురం నాగార్జున, చల్లపల్లి ఈశ్వర్, పెనుకొండ రాము, ఆంధ్రుస్, యర్రగుంట నరేష్, రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పని చేయంలి : గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, సూర్య వాస్తవం : గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనాయకుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణం 11వ వార్డు నందు గురువారం. వార్డు ఇంచార్జ్ ఖలందర్ వార్డులో పర్యటించి వార్డు ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ వార్డులో ఎక్కువగా డ్రైనేజీ సమస్య ఉందని వార్డు ఇంచార్జ్ విన్నవించగా వార్డు ఇంచార్జ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ తో చర్చించి సమస్య వీలైనంత వరకు పరిస్కారం చేస్తామన్నారు. ఏది ఏమైనా దుర్గం లో ఉన్న ప్రజలు మనపై నమ్మకంతో ఓటు వేసారని, ఎవరెన్ని మాటలు అన్నాకూడ అవేవీ పట్టించుకోకుండా జయరాం గెలిస్తే అందరికీ న్యాయం జరుగుతున్న ఉద్దేశంతో గెలిపించారు. ప్రజల కోసం మనం ఎప్పటికైనా పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు.ఈశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.మాజీ కన్వినర్ బొమ్మ మోహన్, కుమార్,శ్రీరాములు,సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు, బెస్త హరి, ఫయాజ్, అబ్బాస్ తిమ్మప్ప, ఫరూక్, అబ్దుల్, సబ్జా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జలిజ సేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంబావు వెంకట రమణ ఆద్వర్యంలో వంగా వీటిమోహనరంగా జయంతివేడుకలు




రాజంపేట డివిజన్, సూర్య వాస్తవం: రాజంపేట పట్టణం గీతాంజలి జూనియర్ కళాశాల నందు జలిజసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంబావు వెంకట రమణ ఆద్వర్యంలో గురువారం కీ.శే వంగవీటి మోహనరంగా 77 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమావేసి ఘననివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారిపోతుండొచ్చు, ఈ కలియుగాంతంవరకు, ఆరిపోని ఉజ్వల జ్యోతి,బడుగుబలహీనవర్గాల ఆశాజ్యోతి, నిరుపేదల పెన్నిధి, మొక్కవోని ధీరుడు మహాయోధుడు, కష్టం అంటే .. నేను ఉన్నా అంటూ లక్షలమందికి అండగా నిలబడిన స్వర్గీయ కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా 77 వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలి. ఈశ్వరయ్య ( బలిజ సేన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి) లక్ష్మీనారాయణ, (లాయర్) కృష్ణ కుమార్ (లాయర్) చంద్రమౌళి, కత్తి సుబ్బరాయుడు, సుదర్శన్ థియేటర్ అదృష్ట, నీలి రవీంద్ర బాబు,(అబ్బిగారి) గోపాల్, సుబ్బ నరసయ్య, ప్రభాకర్ నాయుడు, చల్ల సుధాకర్ ,వినయ్ బాబు ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# సినిమా

## అలాంటి వారిని ఉరి తీయాలి.. రాశిఖన్నా డిమాండ్



అందాల భామలు సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే.. సోషల్ మీడియాలో సమాజంలో జరిగే సంఘటనల పైన కూడా స్పందిస్తూ ఉంటారు. తాజాగా హాట్ బ్యూటీ రాశి ఖన్నా కూడా సోషల్ మీడియాలో ఇలాంటి ఘటన పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి పరిచయమైంది ఈ చిన్నది. తొలి సినిమాతోనే మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. బబ్లీ లుక్స్ తో ఆకట్టుకుంది రాశి ఖన్నా. ఆతర్వాత వరుసగా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. రాశి ఖన్నా కాంట్రవర్సిలకు చాలా దూరంగా ఉంటుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు ఎలాంటి విమర్శల్లో తలదూర్చలేదు. సోషల్ మీడియాలో రాశి ఖన్నా చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా దేశవ్యాప్తంగా ఉన్న చట్టాలను మార్చేసింది కేంద్ర ప్రభుత్వం.. ముఖ్యంగా మహిళలపై అఘాయిత్యాలకు పాలుపడే వారికి కూడా కఠిన శిక్షలు విధించనున్నారు. మైనర్ మీద అత్యాచారం చేసే వారికి ఉరి శిక్ష, గ్యాంగ్ రేప్ చేసిన వారికి 20 ఏళ్ల జైలు శిక్ష.. విధించనున్నారు. వీటిపై ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక్క విషయంలో మాత్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీలు కూడా ఇదే అంశంపై కామెంట్స్ చేయడంతో అది కాస్త వైరల్‌గా మారింది. ఇంతకు నెటిజనులు, సెలబ్రిటీలు.. అసంతృప్తి వ్యక్తం చేస్తోన్న అంశం ఏదంటే.. గ్యాంగ్ రేప్ నిందితులకు విధించే శిక్షల అంశం. దీనిపై చాలా మంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## హీరోయిన్ అతుల్య రవి ఇంట్లో చోరీ.. పనిమనిషిని అరెస్ట్ చేసిన పోలీసులు..



తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన హీరోయిన్ అతుల్య రవి. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన మీటర్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. 2017లో కాదల్ ఖాన్ కటుటే సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఏమాలి, నాదోడిది 2 వంటి పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే అందం, అభినయంతో ఆకట్టుకున్న అతుల్య రవికి అంతగా అవకాశాలు మాత్రం రావడం లేదు. మీటర్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో తెలుగులో మరో ఆఫర్ అందుకోలేదు. ప్రస్తుతం అతుల్య రవి తన తల్లి విజయలక్ష్మితో కలిసి కోయంబత్తూరులోని వాడవల్లి మారుతం రోడ్డులో నివసిస్తుంది. తాజాగా ఈ హీరోయి ఇంట్లో చోరీ జరిగినట్లు సమాచారం. కొద్దిరోజుల క్రితం హీరోయిన్ పాస్ పోర్టుతోపాటు రూ.2000 దొంగిలించినట్లు తెలుస్తోంది. చాలా రోజులుగా ఇంట్లో తన పాస్ పోర్టుతోపాటు డబ్బులు కూడా కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన హీరోయిన్ అతుల్య రవి. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన మీటర్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. 2017లో కాదల్ ఖాన్ కటుటే సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఏమాలి, నాదోడిది 2 వంటి పలు సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే అందం, అభినయంతో ఆకట్టుకున్న అతుల్య రవికి అంతగా అవకాశాలు మాత్రం రావడం లేదు. మీటర్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరచడంతో తెలుగులో మరో ఆఫర్ అందుకోలేదు. ప్రస్తుతం అతుల్య రవి తన తల్లి విజయలక్ష్మితో కలిసి కోయంబత్తూరులోని వాడవల్లి మారుతం రోడ్డులో నివసిస్తుంది. తాజాగా ఈ హీరోయి ఇంట్లో చోరీ జరిగినట్లు సమాచారం. కొద్దిరోజుల క్రితం హీరోయిన్ పాస్ పోర్టుతో పాటు రూ.2000 దొంగిలించినట్లు తెలుస్తోంది. ఇంట్లో తన పాస్ పోర్టుతోపాటు డబ్బులు కూడా కనిపించడం లేదంటూ పోలీసులను ఆశ్రయించారు.

## ఫ్యామిలీతో కలిసి గురువాయూర్ ఆలయంలో రంభ..



తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి అలరించారు. అల్లరి ప్రేమికుడు, అల్లుడా మజాకా, బావగారూ బాగున్నారా, బొంబాయి ప్రియుడు ఇలా అనేక సినిమాల్లో కనిపించింది. హీరోయిన్ గా ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకున్న రంభ అటు స్పెషల్ సాంగ్స్ లో సత్తా చాటింది. అల్లు అర్జున్ నటించిన దేశ ముదురు సినిమాలో స్పెషల్ సాంగ్ అదరగొట్టింది.


# ఆరోగ్యం

## రోజూ ఓ కప్పు కాఫీ తాగితే.. అమేజింగ్ అంతే.!



మంచి నిద్ర, సరిగ్గా ఆకలి వేయకపోవడం లాంటి లక్షణాలు ఉంటే.. మన శరీరంలో మెగ్నీషియం లోపం అయి ఉండవచ్చునని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. దీనికోసం సరైన సమయానికి.. మంచి పౌష్టికాహారం తీసుకుంటే బెటర్ అనేది నిపుణుల మాట. మరి మెగ్నీషియం శరీరంలో పెరగడానికి ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం. మన శరీరం ఫిట్‌గా ఉండాలంటే మెగ్నీషియం శరీరంలో ఎక్కువగా ఉండాలి. కార్బోహైడ్రేట్స్, కొవ్వు, ప్రోటీన్స్ నుంచి మనకు శక్తి వచ్చేలా చేయడంలో మెగ్నీషియం ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఇది మంచి శక్తితో పాటు, చక్కటి నిద్రపట్టేలా చేస్తుంది. రక్తంలో షుగర్‌ను, హార్మోన్లను క్రమబద్ధీకరిస్తుంది. మెగ్నీషియం తగినంత లేకపోతే అనారోగ్య సమస్యలు ఇబ్బంది పడతాయి. మనిషి శరీరంలో మెగ్నీషియం లోపం ఉంటే ఆకలి వేయదు. వికారంగా ఉండటం, వాంతులు రావడం జరుగుతుంది. నీరసంగా కూడా ఉంటారు. హార్ట్ బీట్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. కళ్లు మసకబారటం, కండరాల నొప్పితో పాటు.. ఒత్తిడి పెరుగుతుంది. నిద్ర సరిగ్గా పట్టదు, హైబీపీ వస్తుంది. ఆస్తమా రోగులకు మెగ్నీషియం లోపిస్తే ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుంది. మెగ్నీషియం బాడీలో పెరగాలంటే ఆకుకూరలు, అవకాడో, అరటి పండు, రాస్ బెర్రీస్, ఫిగ్స్ వంటి పండ్లు ఎక్కువగా తీసుకోవాలని న్యూట్రీషియనిస్టులు అంటున్నారు. వీటితో పాటు బ్రోకలీ, క్యాబేజీ, పచ్చి బఠానీలు, మొలకలు వంటి వాటిలో కూడా మెగ్నీషియం బాగా దొరుకుతుందన్నారు. బ్రౌన్ రైస్, ఓట్స్, సీ ఫుడ్స్‌లో మెగ్నీషియం లభిస్తుంది. మెగ్నీషియం వెంటనే బాడీలో ఉత్పత్తి కావాలంటే ఒక కప్పు కాఫీ తాగడమో లేదా డార్క్ చాక్లెట్ తిన్నా మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మెగ్నీషియం లోపానికి వెంటనే జాగ్రత్తలు తీసుకోకుంటే అనారోగ్యానికి గురవుతారని వైద్యులు అంటున్నారు. సబ్జా గింజలు, ప్రోటీన్, కాల్షియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, ఒమేగా-3 కొవ్వు, ఆమ్లాలతో కూడిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటే మెగ్నీషియం శరీరంలో తగ్గదని నిపుణులు చెప్తున్నారు.

## ఖాళీ కడుపుతో రెండు ఆకులను తింటే ఆ సమస్యలన్నీ పరారే..




వేప ఆకుల్లో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మానవ శరీరంలోని అనేక ఆరోగ్య సమస్యలకు వేప దివ్యౌషధం. వేప చర్మ వ్యాధులు, జుట్టు సమస్యలు, శరీరం అంతర్గత ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఖాళీ కడుపుతో వేప నమలడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది క్యాన్సర్‌ను నివారించడంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.



వేప శరీరం నుంచి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. పేలవమైన జీవనశైలి కారణంగా భారత దేశంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య నిరంతరం పెరుగుతోంది. ఈ సమస్యకు చాలా మంది నిరంతరం మందులు వాడుతూ ఉంటారు. బ్లడ్ షుగర్ లెవెల్స్ ని కంట్రోల్ చేయడానికి వేప మంచి హెూం రెమెడీ. ఉదయం పూట ఖాళీ కడుపుతో వేప ఆకులను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. వేప ఆకుల్లో రక్తాన్ని పూర్తిగా శుద్ధి చేసేంత ఔషధ గుణాలు వేపలో ఉన్నాయి. ఇది రక్తం నుండి విషాన్ని తొలగించడం ద్వారా రక్తాన్ని నిర్విషీకరణ చేస్తుంది.. ఇంకా ఆరోగ్యాన్ని మరింత కాపాడుతుంది.. వేప చర్మానికే కాదు పేగుల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఔషధ గుణాలు ఎసిడిటీ నుంచి ఉపశమనం పొందేందుకు సహకరిస్తాయి. వేప ఆకులను నీటిలో వేసి మరిగించి ఉదయాన్నే పరగడుపున తాగితే ఎసిడిటీ, కడుపునొప్పి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. వేప జీర్ణ ప్రక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది కడుపులో పుండు, మంట, గ్యాస్ మొదలైన సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.. ఇంకా ఇది మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. వేప ఆకుల్లో అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మన శరీరం రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. అంతే కాదు జలుబు, దగ్గు మొదలైన వ్యాధులను నయం చేసేందుకు ఉపయోగిస్తారు.

# క్రీడలు



## ప్రధాని నరేంద్ర మోదీతో ముగిసిన భారత క్రికెటర్ల భేటీ

విండీస్-అమెరికా సం యుక్త ఆతిథ్యంగా జరిగిన పొట్టి కప్‌ను సొంతం చేసుకున్న టీమ్ఇండియా గురువారం స్వదేశానికి చేరుకుంది. ఈసందర్భంగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. భారత జట్టు ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయింది. ప్రధానితో కలిసి ఆటగాళ్లంతా అల్పా హారం చేశారు. ఈసందర్భంగా ప్రతీ క్రికెటర్‌ను మోదీ ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రధాని నివాసం నుంచి వారు ఎయిర్‌పోర్టుకు బయల్దేరారు. భారత క్రికెటర్లు నేరుగా ముంబయికి వెళ్తారు. సాయంత్రం 5 గంటలకు రోడ్‌షో, అనంతరం వాంఖడే వేదికగా సన్మానం జరగనుంది. ఫైనల్ రోజున మోదీ స్వయంగా ఫోన్ చేసి ప్లేయర్లతో మాట్లాడిన సంగతి తెలిసిందే. దాదాపు 11 ఏళ్ల తర్వాత టీమ్ఇండియా వరల్డ్ కప్ నెగ్గింది. చివరిగా ఎంఎస్ ధోనీ నాయకత్వంలో వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. అలాగే రెండోసారి టీ20 ప్రపంచ కప్‌ను దక్కించుకోవడానికి 17 ఏళ్లు పట్టింది.

## కోహ్లీ 'ఫిట్‌నెస్' చూశాక.. పోటీపడలేమనుకున్నా: సూర్యకుమార్



టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో అద్భుతమైన క్యాచ్‌తో భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ సంచలనంగా మారిపోయాడు. పొట్టి కప్‌ను అందించిన ఆ క్యాచ్‌ను అందుకోవడానికి పరోక్షంగా విరాట్ కోహ్లీ స్ఫూర్తిగా నిలిచాడని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఫిట్‌నెస్ విషయంలో విరాట్‌ను అందుకోవడం చాలా కష్టమని సూర్య వ్యాఖ్యానిం చాడు. టీ20ల్లో అరంగేట్రం చేసిన తర్వాత కోహ్లీతో కలిసి ఆడిన అనుభవం చాలా ఉపయోగపడిందని తెలిపాడు. "విరాట్ కోహ్లీ అద్భుతమైన నాయకుడు. ఒక్కసారి మైదానంలోకి అడుగుపెడితే అతడి ఎనర్జీ మొత్తం బయటకొచ్చేస్తుంది. పవర్‌హౌస్‌లాంటోడు. ప్రదర్శనతో సంబంధం లేకుండా దూకుడుగా ఉం టాడు. నేను డెబ్యూ చేసిన తర్వాత.. ఎక్కువగా కోహ్లీతో ఆడే అవకాశం లభించింది. ద్వైపాక్షిక సిరీస్‌లతోపాటు వరల్డ్ కప్‌లోనూ ఆడా. అతడితో ఆడేటప్పుడు ఫిట్‌నెస్‌ను పోల్చుకుంటూ ఉంటా. కానీ, ఏ దశలోనూ కోహ్లీ స్థాయికి రాలేనని అర్థమైంది. ఎందుకంటే ఖాళీ ప్రదేశంలోకి బంతిని పంపించి అత్యంత వేగంగా రెండు పరుగులు తీసేందుకు సిద్ధంగా ఉంటాడు. ఒక్కోసారి నాలుగుగా మార్చాలని చూస్తుంటాడు. అందుకే జట్టు స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌కు ఒకే మాట చెప్పా. నా ట్రైనింగ్ టైమ్‌ను ఎక్కువగా విరాట్‌తో ఉండేలా చూడమని కోరా. కొన్ని రోజులు ట్రైనింగ్ లేకపోతే నా శరీరం అలసిపోయినట్లుగా లేదా మానసికంగా సిద్ధంగా లేనట్లు అనిపిస్తుంది. కనీసం శిక్షణ సమయంలో 40 నిమిషాలపాటు అతడిని చూస్తూ జిమ్‌లో గడపడం ద్వారా మళ్లీ ఎనర్జీ వచ్చేస్తుంది" అని సూర్యకుమార్ వ్యాఖ్యానించాడు. టీ20 ప్రపంచ కప్ 2024ను టీమ్ఇండియా సొంతం చేసుకుని 17 ఏళ్ల నిరీక్షణకు తెరతీసింది. రెండోసారి కప్‌ను దక్కించుకోవడంతో భారత జట్టు జెర్సీపై 'రెండు స్టార్లు' చేరాయంటూ సంజూ శాంసన్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టాడు. 'భారత్ ఛాంపియన్స్' అని టీమ్ఇండియా జెర్సీని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీగా పెట్టుకొన్నాడు. విండీస్ నుంచి దిల్లీకి వచ్చిన భారత క్రికెటర్లు ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఆ తర్వాత ముంబయికి బయల్దేరారు. సాయంత్రం 5 గంటలకు ఓపెన్ టాప్ బస్‌పై రోడ్‌షో జరగనుంది. అనంతరం ప్లేయర్లను బీసీసీఐ సన్మానించనుంది.

## విడాకుల రూమర్స్ వేళ.. పాండ్యా సతీమణి పోస్టు వైరల్



టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య తన భార్య నటాషా స్టాంకోవిచ్ నుంచి విడిపోతున్నాడంటూ గత కొద్దికాలంగా జోరుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నటాషా తాజాగా పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "జీవితంలో కొన్ని పరిస్థితుల్లో మనం ఒంటరిగా ఉంటాం. నిరుత్సాహపడతాం. అలాంటివేళ ఎవరూ తోడుగా లేరని బాధ పడనవసరం లేదు. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు. మనకు ఏం కావాలో ఆయనకు బాగా తెలుసు. దానిగురించి భగవంతుడి వద్ద ఓ ప్రణాళిక ఉంటుంది" అంటూ నటాషా ఓ వీడియోను పోస్టు చేశారు. ఇటీవల నటాషా తన ఇన్‌స్టా ఖాతాలో పాండ్యతో కలిసి ఉన్న కొన్ని ఫొటోలను తొలగించారు. కేవలం కుమారుడితో ఇద్దరూ ఉన్న చిత్రాలను మాత్రమే ఉంచడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి.







IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.